ఎస్ ఎఫ్ ఐ యాదాద్రి భువనగిరి జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

– ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్ కుమార్

యాదాద్రి భువనగిరి / ,ఏప్రిల్ 02(వుదయం ప్రతినిధి): మోత్కూర్ మండల అధ్యక్షుడుగా వంశీకృష్ణ, కార్యదర్శిగా ప్రశాంత్ ను ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విద్యను కాసాయికరణ చేస్తూ నూతన జాతీయ విద్యా విధానం పేరుతో విద్యార్థులను చదువులకు దూరం చేసే విధంగా కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్నటువంటి కుట్రని అన్నారు అదేవిధంగా విద్యను బలోపితం చేయాల్సినటువంటి ప్రభుత్వాలు కనీసం విద్య ను పట్టించుకోకుండా అధికారుల ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు తక్షణమే నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దుచేసి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు నాంది పలకాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ గా ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూనాము అదేవిధంగా ఈనెల 12,13 తేదీల్లో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగే ఎటువంటి జిల్లా మహాసభలను జయప్రదం చేసి జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసి విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటం చేసే దిశగా కార్యచరణ రూపొందించుకోవడానికి మరో అవకాశం రానున్నదని అన్నారు గతంలో జిల్లా వ్యాప్తంగా అనేక విద్యార్థి ఉద్యమాలు చేసి అనేక సమస్యలను పరిష్కరించడంలో క్రియాశీలకంగా వ్యవహరించినటువంటి భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ లో విద్యార్థుల భవిష్యత్తుకు మరో దిక్సూచి అని అన్నారు అందుకేనే యాదాద్రి భువనగిరి జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరుతు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు వెంకటేష్,సహాయవకార్యదర్శి మడికంటి అనిల్,సంపత్,విష్ణు,తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవి మరియు ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం

గద్వాల ఏప్రిల్ 2 (వుదయం ప్రతినిధి) మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం, హెచ్ఐవి ఎస్ టి ఐ ఇండికేటర్స్ పై సమీక్ష సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు దాదాపు 173 హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శశికళ మాట్లాడుతు హెచ్ఐవి, ఎయిడ్స్ ఎన్ని మార్గాల ద్వారా వస్తుంది ఎలా వస్తున్నది వాటి పరిణామాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వాటిపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా జననేంద్రియ వ్యాధులు అంటే బాహ్య అంతర జననంగాలకు లైంగికంగా కానీ లేదా వ్యక్తిగత పరిశుభ్రత లేకపోవడం వలన వచ్చే వ్యాధులు, సుఖ వ్యాధులు అంటే లైంగిక సంపర్కం వలన వచ్చే వ్యాధులు ఉదాహరణకు:– సిఫిలిస్, గనేరియా మొదలైనవి గా ఉంటాయని ఆమె తెలిపారు. డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సిద్ధప్ప మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ సుఖ వ్యాధుల గురించి మాట్లాడుతూ ముఖ్యంగా మగవారిలో వ్యాధుల లక్షణాలు జననాంగాలకు కురుపులు, పుండ్లు, దురద, వాపు, మూత్రం పోయినప్పుడు మంట చీమ పడడం మలద్వారం వద్ద పండ్లు దురద స్రావాలు నోట్లో పుండ్లు వంటివి ఏర్పడతాయని తెలిపారు. ఈసమీక్ష సమావేశానికి జిల్లా వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రోగ్రామ్ ఆఫీసర్లు మరియు జిల్లా ప్రోగ్రామ్ అసిస్టెంట్ జి కృష్ణ సాగర్ డీడీఎం రామాంజనేయులు, జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్యామ్ సుందర్, మక్సూద్, ఏఎస్ఓ తిరుమలేష్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ మధుసూదన్ రెడ్డి,, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ వారియర్స్ కు నూతన మొబైల్ ఫోన్స్ అందజేసిన జిల్లా ఎస్పీ రితిరాజ్

గద్వాల ఏప్రిల్ 2 (వుదయం ప్రతినిధి)సైబర్ నేరాలకు గురైన బాధితుల నుండి పిర్యాదు అందిన వెంటనే పోలీస్ స్టేషన్ ల వారిగా నియమించిన సైబర్ వారియర్స్ తక్షనమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రితిరాజ్ పోలీస్ సైబర్ వారియర్స్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయం లోని సమావేశ హాల్ నందు జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్ ల వారిగా నియమించిన సైబర్ వారియర్స్ తో సమావేశం అయి జిల్లా లో జరుగుతున్న సైబర్ నేరాలు, ప్రజలు మోసపోతున్నారు. తీరు, నమోదు అయిన కేసులలో ఫ్రీజ్ అయిన అమౌంట్, పోగొట్టుకున్న అమౌంట్ బాధితులకు తిరిగి అందజేసేందుకు తీసుకుంటున్న చర్యల పై జిల్లా ఎస్పీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కాలానుగుణంగా పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు సైబర్ వారియర్స్ తమ పోలీస్ స్టేషన్ ల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. బ్యాంక్ అధికారులు ఎవరు కూడ అకౌంట్, ఓటిపి వివరాలు అడుగరు అనే విషయాలను, ఓ టి పి. ఎలక్ట్రిసిటీ డిపార్ట్ మెంట్ వారు ఎవరూ కూడా పెండింగ్ బిల్లులు కట్టమని ఫోన్ చెయ్యరు అనే విషయాలను అవగాహనా కార్యక్రమాలలో ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్ లలో వచ్చే యాడ్స్ ను నమ్మి అందులో ఉంచిన మొబైల్ నం కు కాల్ చేయడం ద్వారా మన మొబైల్స్ లో ఉన్న సమచారం సైబర్ నేరగాళ్లకు చేరుతుందని ఈ విషయన్ని గ్రహించాలని ప్రజలకు సూచించారు.

సైబర్ వారియర్స్ కు మొబైల్స్ ఫోన్ లు అందజేత

సైబర్ నేరాలకు గురైన బాదితులకు సైబర్ వారియర్స్ మరింత అందుబాటులో ఉండేందుకు జిల్లా ఎస్పీ సైబర్ వారియర్స్ కు మొబైల్ ఫోన్స్ అందజేయడం జరిగింది .బాదితులు సైబర్ నేరాలకు గురైనప్పుడు పిర్యాదు చేయడానికి, తమ కేసు స్టేటస్ తెలుసుకునేందుకు ఈ మొబైల్స్ నం లు ఎంతగానో ఉపయోగపడతాయని , బాదితులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ సూచించారు. సైబర్ నేరాలకు గురైన బాదితులు తక్షణమే 1930కు కాల్ చేస్తే వారు NCRP portal (www.cybercrime.gov.in) లో కంప్లైంట్ రెస్ చేయడం జరుగుతుంది. ఆ సమయంలో చాలా సందర్భాలలో ఆ నెంబర్ బిజీ వస్తుంది, ఇలాంటీ సందర్భాలలో వారి కాల్స్ సంభందిత పోలీస్ స్టేషన్ లో సైబర్ వారియర్స్ కు కేటాయించిన మొబైల్ నేం కు ఆటోమేటిక్ గా కనెక్ట్ అవుతుంది. అప్పుడు సైబర్ వారియర్స్ ఎన్ సి ఆర్ పి పోర్టల్ (www.cybercrime.gov.in) లో కంప్లైంట్ రెస్ చేయడం ద్వారా బ్యాంక్ అదికారులు ట్రాన్స్ఫర్ అయిన అమౌంట్ ను ఫ్రీజ్ చేయడం, తరవాత నేరస్థులకు నోటీస్ లు జారీ చేసి అమౌంట్ బాదితులకు రిఫౌండ్ చేయడం జరుగుతుంది. అలాగే సైబర్ నేరం కు సంబందించిన కేసు స్టేటస్ ను బాదితులు ఆయా పోలీస్ స్టేషన్ సైబర్ వారియర్ నం కు కాల్ చేసి తెలుసుకోవచ్చు అనీ జిల్లా ఎస్పీ తెలిపారు. పోలీస్ స్టేషన్ ల వారిగా సైబర్ వారియర్స్ మొబైల్ నెంబర్ లు

ఆలంపూర్ –8712663000, గద్వాల్ టౌన్ – 8712665222, అయిజ –8712665252,
రాజోలి –8712665333, మనోపాడ్ –8712665353,
శాంతి నగర్ – 8712665430,
కె టి దొడ్డి – 8712665431, ఉండవల్లి – 8712665433, ఇటిక్యాల –8712665434,
ధరూర్ –8712665435, గద్వాల్ రూరల్ – 8712665436, గట్టు – 8712665437,
కోదండ పూర్ – 8712665438, మల్దకల్ – 8712665459. ఈ సమీక్షలో జిల్లా అదనపు ఎస్పీ కె. గుణ శేఖర్, సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ రాజు, ఆయా పోలీస్ స్టేషన్ ల సైబర్ వారియర్స్ పాల్గొన్నారు.

చెక్ పోస్టుల దగ్గర వాహనాల తనిఖీల్లో ఏలాంటి రశీదులు లేని 11,54,200/- రూపాయలు సీజ్

గద్వాల ఏప్రిల్ 2 (వుదయం ప్రతినిధి)లోక్ సభ ఎన్నికల కోడ్ లో బాగంగా జిల్లా సరి హద్దు చెక్ పోస్టు లలో విస్తృతంగా పోలీసులు వాహనాల తనిఖీలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు.మంగళవారం ఉండవల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పుల్లురు చెక్ పోస్టు దగ్గర పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో ఎలాంటి రశీదులు లేని 11లక్షల రూపాయలు, అలాగే కె టి దొడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో నందిన్నే చెక్ పోస్టు దగ్గర జరిపిన వాహన తనిఖీల్లో 54 వేల 2 వందల రూపాయలు సీజ్ చేయడం జరిగిందని వీటిని పంచనామా ఆనంతరం జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసెల్ కమిటీకి అప్పగించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జోగుళాంబ గద్వాల్ జిల్లా పరిధిలో ఎవరైన 50 వేల రూపాయలకు మించి ఎక్కువ డబ్బులను తీసుకువెళ్లరాదని ఒక వేళ తీసుకెళ్తే తగిన రశీదులు, పత్రాలు వాటి వివరాలు వెంట తీసుకెళ్ళాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.

నిబంధనల ప్రకారం ప్రతి అభ్యర్థి యొక్క ఎన్నికల ఖర్చుల వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భవేష్ మిశ్రా

జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 2(వుదయం ప్రతినిధి) భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థుల ఎన్నికల ఖర్చు వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు.మంగళవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఫ్లయింగ్ స్క్వాడ్, వ్యయ నోడల్ అధికారులు, వీడియో సర్వేలెన్సు బృందాలు, వీడియో వ్యూయింగ్ బృందాలు, అకౌంటింగ్ బృందాలు, మానిటరింగ్ సెల్, కాల్ సెంటర్, స్టాటిక్ సర్వే లైన్స్ బృందాలు, వ్యయ మానిటరింగ్ సెల్ బృందాలు తహసిల్దారులు, ఎంపీడీవోలు, సెక్టార్ అధికారులు, నోడల్ అధికారులతో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చుల వివరాలను ఎన్నికల విధులలో ఉన్న ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, ఎన్నికల వ్యయ పరిశీలకులు, వీడియో సర్వేలెన్సు బృందాలు వీడియో వ్యూయింగ్ బృందాలు, అకౌంటింగ్ బృందాలు, మానిటరింగ్ సెల్, కాల్ సెంటర్, స్టాటిక్ సర్వే లైన్స్ బృందాలు, వ్యయ మానిటరింగ్ సెల్ బృందాలు కేటాయించిన విధులను పకడ్బందీగా నిర్వహిస్తూ నిష్పక్షపాతంగా అభ్యర్థుల ఖర్చుల వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు.జిల్లాలో వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో జరిగే సభలు, సమావేశాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు, కరపత్రాలు పంపిణీ, వీఐపీలు పాల్గొనే బహిరంగ సభలు వాటికి అయ్యే ఖర్చు వివరాలను నిషితంగా పరిశీలించి,ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు అభ్యర్థి ఖాతాలో నమోదు చేయాలని అన్నారు.ఏప్రిల్ 18వ తేదీ నుండి నామినేషన్ల ప్రక్రియ మొదలవబోతుండడంతో ప్రతి బృందం అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అనుమానాలు ఉన్న జిల్లా ఎన్నికల అధికారిని సంప్రదించాలన్నారు.ఎంపీడీవోలు తమ మండల స్థాయిలో ప్రతిరోజు జరుగుతున్న వివిధ పార్టీల కార్యకలాపాల గురించి తెలియజేయాలని మద్యం, యువతకు క్రీడా సామగ్రి, బహుమతులు ఇతరత్రా వస్తువులు పంపిణీ చేసి,ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే అవకాశం ఉన్నందున ప్రతి వాహనాన్ని నిశిత తనిఖీ చేయాలన్నారు.ఎస్.ఎస్.టి, వి.ఎస్.టి, ఎఫ్.ఎస్.టి బృందాలు ప్రభుత్వ అనుమతులు లేని అక్రమ ఇసుక రవాణా, రేషన్ బియ్యం రవాణా చేయు వాహనాలను సైతం తనిఖీ చేసి సీజ్ చేసి కేసులు నమోదు చేయాలని తెలిపారు. ఎన్నికల విధులలో ఉన్న ప్రతి బృందం రోజువారి టైం టేబుల్ ప్రకారం తనిఖీలు చేపట్టి ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పర్యవేక్షణ చేయాలన్నారు.సెక్టార్ అధికారులు తమ సెక్టార్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి పోలింగ్ కేంద్రాలలో కావలసిన మౌలిక వసతుల కల్పన వివరాలను సంబంధిత తహసిల్దార్ కు అందజేసి పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బందికి డిస్ట్రిబ్యూషన్ రోజు కంటే ముందుగానే సమాచారం అందించాలన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని పోలింగ్ సిబ్బంది వడ దెబ్బ తగలకుండా బస్సులలో త్రాగు నీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. పోలింగ్ అనంతరం ఈవీఎం లను క్లోజుడ్ బటన్స్ ను సరి చూసుకోవాలని ఫామ్ 17 ని సెక్టర్ అధికారి ఆధ్వర్యంలో నింపే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.ఎన్నికల విధులలో ఉన్న అధికారులు, సిబ్బంది ఫామ్ 12 ద్వారా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలని అన్నారు. గ్రామస్థాయిలో ఎన్నికల విధులలో ఉన్న పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు సైతం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు నమోదు చేసుకోవాలన్నారు.భూపాలపల్లి జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించిన వివరాలను పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారికి అందజేయాలని భూపాలపల్లి జిల్లాలోనే ఫెసిలిటేషన్ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వేసే అవకాశం కల్పిస్తున్నామన్నారు.

ఒకవేళ ఉద్యోగులు తమ స్వగ్రామంలో పోస్టల్ బ్యాలెట్ ఓటు వేయవలసి వస్తే మే 3వ తేదీ నుండి 8వ తేదీ వరకు ఒకరోజు సాధారణ సెలవులను మంజూరు చేస్తామన్నారు. ఎన్నికలలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కు విరుద్ధంగా ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే అవకాశం ఉన్నందున గ్రామస్థాయిలో సి– విజిల్ మొబైల్ యాప్ ద్వారా పిర్యాదు చేసే ప్రక్రియ అలాగే కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 1950 కంట్రోల్ రూములకు సమాచారం అందించే విధంగా విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలలోని గ్రామాల ప్రధాన కూడళ్లలో సి–విజిల్ వినియోగానికి సంబంధించిన పోస్టర్లను ఏర్పాటు చేయాలని ఏ రాజకీయ పార్టీకి చెందిన అభ్యర్థులైనా, నాయకులైన ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని, పిర్యాదు దారుల వివరాలు గోప్యముగా ఉంచుతామని, పిర్యాదు వచ్చిన 100 నిమిషాలలో టీములు తనిఖీలు చేపట్టి రుజువైన పక్షంలో చట్ట ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.జిల్లా ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారంగా జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో జిల్లా వ్యాప్తంగా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పోలీసు శాఖ ద్వారా నిరంతర పర్యవేక్షణ జరుగుతుందన్నారు.జిల్లా సరిహద్దు ప్రాంతాలలో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి వాహనాలను తనిఖీ చేయడం జరుగుతుందని.ఎస్ ఎస్ టి, వి ఎస్ టి, ఇతర బృందాలతో పాటు అనుమానం ఉన్న ప్రతి చోట పోలీస్ సిబ్బంది ద్వారా తనిఖీలను ముమ్మరం చేశామని సిఆర్పిఎఫ్, పారామిలటరీ బలగాల ద్వారా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా అవగాహన కల్పిశున్నామన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి

అనుమానాస్పద గ్రామాలలో, కాలనీలలో నాకబంది నిర్వహిస్తూన్నమని ప్రశాంతమైన ఎన్నికలు జరగడానికి పోలీస్ శాఖ అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ఆర్డీవో మంగీలాల్, డి.ఎస్ డిఎస్పీ సంపత్ రావు, నోడల్, సెక్టార్, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, వి ఎస్ టి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో నెమలి మృతి... ఫారెస్ట్ అధికారులకు అప్పగించిన పోలీసు అధికారులు

అలంపూర్ ఏప్రిల్ 2 (వుదయం ప్రతినిధి)కుక్కల దాడిలో జాతీయ పక్షి నెమలి మృత్యువాత పడినఘటన మానవపాడు మండలములో మంగళవారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై చంద్రకాంత్ తెలిపిన వివరాల ప్రకారం అటవీ ప్రాంతం నుండి గ్రామ పరిసరాల్లో ఆహారం కోసం నెమలి వచ్చినట్లు తెలియజేసారు. మండల లోని చెన్నిపాడు గ్రామ శివారు లో అటవీ ప్రాంతం నుండి నెమలి గ్రామంలోకి ప్రవేశించింది. ప్రవేశించిన వెంటనే ఆ నెమలిని కుక్కలు చూడటంతో వెంటనే నెమలిపై దాడి చేశాయి ఆ ఘటనలో నెమలి మృతి చెందిందని అని గ్రామస్తులు తెలియజేసారు. ఈ సమాచారం చెన్నిపాడు గ్రామస్తులు స్థానిక ఎస్సై కు సమాచారం ఇచ్చారు.

సమాచారం ఇచ్చిన వెంటనే ఎస్సై వెంటనే స్పందించి గ్రామానికి పోలీసులను పంపించి కుక్కల దాడిలో మృతి చెందిన నెమలిని వెటర్నీ హాస్పిటల్ కు అధికారులు తీసుకుని వచ్చారు.ఎస్సై అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించి వారు వెంటనే వెటర్నీ హాస్పిటల్ కు చేరుకొని పారెస్టు అధికారులు నెమలి కళేబరానికి వైద్య పరీక్షలు నిర్వహించి ఖననం చేస్తామని అటవీ శాఖ అధికారి కీర్తి తెలిపారు.

సోమగూడెం టోల్ ప్లాజా చెక్ పోస్ట్ వద్ద 75000 నగదు స్వాధీనం

కాసిపేట ఏప్రిల్ 2 (వుదయం విలేకరి)
కాసిపేట పోలీస్ స్టేషన్ పరిధి టోల్ ప్లాజా సమీపంలో ఏర్పాటు చేసిన ఎస్ ఎస్ టి –2 చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీ లో బాబాసాగర్, చింతలమానేపల్లి, కి చెందిన గొలం నరేష్ ధ్రువీకరణ పత్రాలు లేకుండా తరలిస్తున్న 75000 రూపాయలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని కాసిపేట ఎస్సై సి. ప్రవీణ్ కుమార్ తెలిపారు స్వాధీనం చేసుకున్న నగదును తదుపరి చర్యల కోసం ఎస్ ఎస్ టి సిబ్బంది ఇన్చార్జ్ కి అందజేయడం జరిగిందని తెలిపారు

నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నేత జక్కుల చిన్న జంగయ్య యాదవ్

వెల్దండ ఏప్రిల్ 2 (వు ద యం) మండల పరిధిలోని కే స్లీ తాండ గ్రామ మాజీ సర్పంచ్ బుజ్జి లక్ష్మణ్ నాయక్ నూతన గృహప్రవేశ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు జియాగూడ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్య యాదవ్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు ఆయనతోపాటు మాజీ సర్పంచ్ పెద్ది రామకృష్ణ,, బి ఎం ఎస్ చైర్మన్ శ్రీను నాయక్, ఆయా గ్రామాల సర్పంచులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

పి.ఎ.సి.ఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

పాపన్నపేట, ,ఏప్రిల్ 02(వుదయం ప్రతినిధి): ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాపన్నపేట ఆధ్వర్యంలో మండల పరిధిలోని మల్లంపేటలో మంగళవారం జిల్లా సహకార ఆడిట్ అధికారి కరుణాకర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యాన్ని విక్రయించాలని రైతులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో పాపన్నపేట సీఈవో నవీన్ కుమార్, సిబ్బంది నర్సింలు, జయచందర్ మరియు రైతులు బాపురెడ్డి, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

మూడు నెలల కాంగ్రెస్ పాలనలో రైతులకు కన్నీరే మిగిలింది

మాజీ మంత్రి, ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 2(వుదయం ప్రతినిధి) తొమ్మిన్నరేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో ఎక్కడా ఒక్క ఎకరం ఎండలేదని మాజీ మంత్రి, పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మంథని మున్సిపల్ పరిధిలోని పోచమ్మవాడ సమీపంలో ఎండిన పంటపొలాలను జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఎండిన పంటలను చూపిస్తూ కన్నీరు పెట్టుకున్న రైతులను వారు ఓదార్చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అదికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో పాలకులు నీళ్లిస్తామని భరోసా ఇవ్వడం మూలంగానే రైతులు పంటలు సాగుచేసుకున్నారని, పంటలు సాగుచేసుకున్న తర్వాత నీళ్లివ్వక పోవడంతో నష్టపోయారని ఆయన అన్నారు. తమ ప్రభుత్వం అదికారంలో ఉన్నప్పుడు వర్షాబావంఏర్పడి నీళ్లు పరిస్థితుల్లో నీళ్లు ఇవ్వలేమని ముందుగానే రైతులకు చెప్పామని, దాంతో రైతులు కూడా పంట సాగుకు ముందుకు రాలేదన్నారు. రైతుల పట్ల, ముందుచూపు లేని కాంగ్రెస్ ప్రభుత్వం మూడు మాసాల్లో రైతులకు కన్నీరు మిగిల్చిందని ఆయన అన్నారు. సాగునీరు అందక పంటలు ఎండిపోయి రైతులు నష్టపోతే పరామర్శించి ఆదుకుంటామని భరోసా ఇవ్వాల్సింది పోయి గత ప్రభుత్వం, పాలకులపై నిందలు వేయడం, విమర్శలు చేయడం విడ్డూరంగాఉందన్నారు. అకాల వర్షాలతో పంట నష్టం జరిగితే ఆనాడు తమ ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకుందనే విషయాన్ని కాంగ్రెస్ పాలకులు గుర్తించాలన్నారు. ఎండిన పంట ఎకరాకు రూ.25వేల చొప్పున అందించి ఆదుకోవాలని, అలాగే పంట మద్దతు ధర రూ.500 బోనస్‌పై వెంటనే ప్రకటన చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.అదేక్రమంలో ప్రతిపక్షంలో ఉండి ప్రతిపక్ష పాత్ర పోషిస్తే రాజకీయాలు చేస్తున్నారని మాట్లాడటం విడ్డూరంగా ఉందని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. మంథని పట్టణంలోని పోచమ్మవాడ సమీపంలో బిరుదు మల్లయ్య,శ్రీనివాస్‌ల ఎండిపోయిన పంట పొలాలను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లయ్య, శ్రీనివాస్‌లు 14ఎకరాల్లో పంట సాగు చేశారని, నెల రోజులుగా నీళ్లు రాకపోవడంతో పంట పూర్తిగా చేతికి రాకుండా పోయిందని, అప్పులు, ఆస్తులు అమ్ముకుని పంటలు వేసుకుంటే కాంగ్రెస్ పాలకుల అసమర్థతతో ఆగమై పోయారని ఆయన వాపోయారు. ఎండిన పంటలకు నష్టపరిహారంతో పాటు మిగిలిన పంటలను కాపాడాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నేతృత్వంలో రైతులతో కలిసి 36గంటల నిరసన దీక్ష చేపట్టితే జిల్లాలో ఎండిన పంటలను పరిశీలించి రైతులకు భరోసా కల్పించాల్సిన పాలకులు జిల్లా కేంద్రంలో కూర్చుండి అధికారంలో లేని వాళ్లపై అబండాలు వేస్తున్నారని అన్నారు. గత సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో వర్షాలు కురియలేదని మంత్రి మాట్లాడటం విడ్డూరంగా ఉందని, గత రెండు మాసాల్లో రికార్డు స్థాయిలో వర్షాలు కురిసినట్లు రికార్డులు ఉన్నాయని, రెండు మాసాల్లో సాధారణ వర్షాపాతం 177.5 ఉండాల్సి ఉండగా 251.9శాతం అత్యధికంగా వర్షాపాతం నమోదు అయిందన్నారు. పంటలకు సాగునీరు అందించలేక నీళ్లు లేవని, వర్షాలు కురియలేదని సాకులు చెబుతున్నారని ఆయన దుయ్యబట్టారు. గత ప్రభుత్వంలో ఏనాడైనా ముఖ్యమంత్రి రైతులను పట్టించుకున్నాడా అని విమర్శలు చేస్తున్నారని, ప్రజల ఓట్లతో గెలిచిన కాంగ్రెస్ పెద్దలు ఏనాడైనా రైతులను పరామర్శించి భరోసా ఇచ్చారా అని ఆయన ప్రశ్నించారు. అంతేకాకుండా గత ఏడాదిలో అకాల వర్షాలతో పంట నష్ట జరిగితే ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకుందని ఆయన గుర్తు చేశారు. పంట నష్టపరిహారం కింద రాష్ట్ర వ్యాప్తంగా రూ.151కోట్లు కేటాయించగా పెద్దపల్లిజిల్లాలో 6910ఎకరాలకు గాను 5790 మంది రైతులకు రూ.6.94కోట్ల నష్టపరిహారం చెల్లించిన విషయాన్ని గుర్తించాలని ఆయన అన్నారు. ప్రభుత్వ అసమర్థతను కప్పి పుచ్చుకునే ప్రయత్నాలు చేస్తున్నారే కానీ రైతులకు మనోధైర్యం కల్పించాలనే ఆలోచన చేయడం లేదని ఆయన విమర్శించారు. ప్రతిపక్షంలో ఉండి తాము పోరాటం చేస్తే రాజకీయమంటున్నారని, రైతుల్లో చైతన్యం రావాలని, కాంగ్రెస్ మెడలు వంచాలని ఆయన పిలుపునిచ్చారు. రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకునే వరకు పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

నవోదయలో సీట్లు సాధించిన స్లేట్ విద్యార్థులు

జన్నారం,ఏప్రిల్ 2(వుదయం ప్రతినిధి) మండలంలోని స్లేట్ పాఠశాలల విద్యార్థులు నవోదయలో సీటు సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పాఠశాలకు చెందిన కాంద్రపు అశ్విత్,కొత్తపల్లి రితీష్ ఆరవ తరగతిలో ప్రవేశానికై జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించారని,అదేవిధంగా స్థాపించిన మొదటి సంవత్సరంలోనే స్లేట్ ఎక్సెలెన్స్ స్కూల్ కు చెందిన దుంగావత్ హర్షిత్ నాయక్ ఐదవ తరగతి,అనుముల సహస్ర ఎనిమిదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులు రెండు సీట్లు జవహర్ నవోదయ పాఠశాలలో చదువుటకు అర్హత సాధించారని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులను స్లేట్ విద్యాసంస్థల చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి, అడ్మినిస్ట్రేటర్ ఏనుగు రజిత రెడ్డి, స్లేట్ ఎక్సలెన్స్ స్కూల్ ప్రిన్సిపల్ మరియా మేడం, ఉపాధ్యాయులు అభినందించారు.

ఉపాధి హామీ కూలీలకు ఫస్ట్ ఎయిడ్ కిట్స్ అందజేత

జన్నారం,ఏప్రిల్ 2(వుదయం ప్రతినిధి) మండలంలోని కలమడుగు గ్రామ శివారులో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు జన్నారం ఎంపీడీవో శశికళ ఫస్ట్ ఎయిడ్ కిట్స్ లను అందజేశారు.మంగళవారం రోజున మధ్యాహ్నం ఆమె గ్రామ శివారులో చేపట్టిన ఉపాధి హామీ పనులను పరిశీలించారు అనంతరం అక్కడ పనిచేస్తున్న ఉపాధి హామీలకు వైద్య శాఖ సహకారంతో ఫస్ట్ ఎయిడ్ కిట్స్ లను అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఎండల తీవ్రత నేపథ్యంలో ఉపాధి హామీ కూలీలు జాగ్రత్తలు తీసుకొని పని చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఈజిఎస్ ఏపీవో రవీందర్,ఎంపీఓ రమేష్,అధికారులు,కూలీలు పాల్గొన్నారు.

కాజీపేటలో ఘనంగా సర్వాయి పాపన్న వర్ధంతి

తొలి బహుజన రాజ్యాన్ని స్థాపించిన పాపన్న

రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షులు పెద్ది వెంకటనారాయణగౌడ్

కాజీపేట, ఏప్రిల్ 02(వుదయం ప్రతినిధి) : తొలి బహుజన రాజ్యాన్ని స్థాపించింది సర్దార్ సర్వాయి పాపన్న అని రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షులు పెద్ది వెంకటనారాయణ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కాజీపేట చౌరస్తాలో బహుజన రాజ్య స్థాపకుడు సర్దార్ సర్వాయి పాపన్న 314 వర్ధంతి తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో పల్లగాని అమ్మయ్య అధ్యక్షతన నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షుడు పెద్ది నారాయణ గౌడ్ , తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గౌని సాంబయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకటనారాయణ మాట్లాడుతూ బహుజన రాజ్యం విజయం సాధించినవారి గురించే రాయబడిందే చరిత్ర అయ్యిందనియ, క్షత్రియ రాజులు, అగ్రవర్ణ భూస్వామ్య కులాలవారు వారి ఎదుగుదలకు చేసే ఆక్రమణలు, దోపిడీలు, లూటీలను చరిత్ర గొప్ప పోరాటాలుగా, వారిని పోరాట యోధులుగా చిత్రీకరించిందని, వారి ఆధిపత్యాన్ని ఎదిరించిన సర్వాయి పాపన్నను దోపిడీ దొంగగా చిత్రీకరించిందన్నారు. దుర్గములు నిర్మించి, దుర్గములను సాధించి రాజ్యమును విస్తరించుకొన ప్రయత్నించినవాడు దొర గాక దొంగ యెట్లగును' అని ప్రశ్నించిన మల్లంపల్లి సోమశేఖర శర్మ కోణంలో పాపన్న చరిత్రను అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పాపన్న తన 59 సంవత్సరాల కాలంలో ఖిలాషాపురం, షాపురం, కొలనుపాక, భువనగిరి ప్రాంతాలను ఆధారం చేసుకొని గోల్కొండ కోటను ఆక్రమించి తొలి బహుజన రాజ్యాన్ని స్థాపించిన పోరాట వీరుడు. భూస్వామ్య, బానిసత్వ ప్రభుత్వాలను ప్రత్యామ్నాయ సమాంతర బహుజన రాజ్యాన్ని ఈ గడ్డ మీద ఏర్పాటు చేసిన వీరుడి చరిత్రను ఆధిపత్య కులాల చరిత్రకారులు మట్టిలో కప్పేశారని అన్నారు. అనంతరం గౌని సాంబయ్య, శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ మాట్లాడుతూ.. విజేతలు మాత్రమే నిర్మించిన చరిత్రను పరాజితుల కోణం నుండి పునర్నిర్మాణం చేసుకోవాలి. అధిపత్య కులాలవారు బహుజనులను అణగదొక్కుతున్న17 వ శతాబ్దంలోనే పాపన్న సైన్యాన్ని తయారు చేసుకున్నాడని, అతని నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ నేటి తరం నేర్చుకోవాలన్నారు. సబ్బండ వర్గాలను ఏకం చేసి 1675 సంవత్సరంలో మొదలైన పోరాటం సర్వాయిపేట, మొఘల్ అనుయాయులు, ఫౌజీదారుల నుంచి కొల్లగొట్టిన ధనంతో 12 ఎకరాల విస్తీర్ణంలో శత్రు దుర్భేధ్యమైన కోటను నిర్మించుకున్నాడు. సర్వాయిపేట కేంద్రంగా రాజ్య విస్తరణ మెదలుపెట్టి, 1698 తాడికొండ లో 50 ఎకరాల విస్తీర్ణంలో నాలుగు బురుజులతో బలమైన కోటను నిర్మించాడని తెలిపారు. షాపురం కోటను 1700 సంవత్సరంలో మొదలుపెట్టి 1705 వరకు నిర్మించినట్టుగా తెలుస్తున్నది. భువనగిరి, ఖైరాన్‌పల్లి, హుస్నాబాద్ ప్రాంతాలలో రక్షణ స్థావరాలను ఏర్పాటు చేసుకొని పాపన్న 25 సంవత్సరాల కాలం పాటు యుద్ధాలు, పోరాటాలలో మునిగి తేలాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాజీపేట మండల అధ్యక్షుడు మోడెం రాజేందర్ గౌడ్, బైరి ప్రభాకర్ గౌడ్, పల్లగాని అమ్మయ్య గౌడ్, ముంజ వెంకట్రాజ్యం గౌడ్, మాచర్ల క్రాంతి కుమార్ గౌడ్, మోడెం సదానందం గౌడ్, తాళ్లపల్లి శ్యామ్ గౌడ్, మారగోని విజేందర్ గౌడ్, బుంగాని రాజేంద్రప్రసాద్ గౌడ్, పల్లగాని శ్రీరాములు, తిప్పిరిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మాదిగలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ

అధినేత మల్లికార్జున కార్గే దిష్టిబొమ్మ దగ్ధం

హనుమకొండ, ఏప్రిల్ 02(వుదయం ప్రతినిధి) : హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం అంబేద్కర్ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కార్గే, తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మల దహనం చేశారు. కాంగ్రెస్ పార్టీ మాదిగలని మోసం చేసిందని ముఖ్య అతిథులు %వీరా మీరా% పరకాల నియోజకవర్గ ఇన్చార్జ్ మంద రాజు మాదిగ, రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో 17 పార్లమెంట్ స్థానాలు ఉంటే అందులో ఒక్క సీటు కూడ మాదిగలకు కేటాయించక పోవడం బాధాకరమని వారు మాట్లాడుతూ అన్నారు.

కాంగ్రెస్ పార్టీ పూర్తిగ మాలల పార్టీ గ మారింది కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కర్గే తన మాల కులస్తులకే ఎంపీ సీట్లు కేటాయిస్తున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తిగా మాలల చేతుల్లో బంది అయ్యాడు. మాదిగల జనాభా 75% ఉన్న ఒక్క ఎంపీ సీటు ఇవ్వకుండా మాదిగలను అణిచివేతకు గురి చేస్తున్నా సీఎం రేవంత్ రెడ్డి కడియం శ్రీహరి 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఒక్క మాదిగ బిడ్డను కూడా ఎదగనీయకుండా నేను మాదిగనని చెప్పుకుంటూ కడియం శ్రీహరి తన రాజకీయ జీవితము అంచలంచలుగా ఎదుగుకుంటూ ఇపుడు వరంగల్ పార్లమెంట్ ఎంపీ సీటు తన కూతురికి కావ్యకు ఇప్పించడం మాదిగలకు బాధాకరం అని అన్నారు.

మాదిగ కులస్తులు 100% కడియం కావ్యను మాదిగ పల్లెలలో మాదిగ గ్రామాలలో మండల కేంద్రంలో నియోజకవర్గం లో జిల్లా కేంద్రంలో రానీయమని ఓడిస్తామని మాట్లాడడం జరిగిందిఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చాతాళ్ళ రమేష్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ, జిల్లెల్ల మురళి మాదిగ రాష్ట్ర కార్యదర్శి, ఇనుముల పూర్ణయ్య మాదిగ జిల్లా ఉపాధ్యక్షులు, గజ్జి మధు దామెర మండల అధ్యక్షులు, ఆత్మకూరు మండలం ఇన్చార్జి గోవిందు రవికుమార్ మాదిగ, పరికి విజయ్ మాదిగ, రఘు మాదిగ, ప్రసాద్ మాదిగ, ప్రదీప్ మాదిగ, వినయ్ మాదిగ, నాగరాజు మాదిగ, జైపాల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ ఎన్నికల్లో లబ్ధి పొందడానికి కెసిఆర్ కాంగ్రెస్ పై ఆరోపణలు.!

– కాంగ్రెస్ పార్టీసేవాదళ్ అధ్యక్షుడు నకిరే కంటి మోహన్ గౌడ్.

హనుమకొండ, ఏప్రిల్ 02(వుదయం ప్రతినిధి) : పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలవడానికి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అసత్య ఆరోపణలు చేస్తున్నారని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు నకిరేకంటి మోహన్ గౌడ్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ప్రజాదారణ చూసి ఓర్వలేకనే కేసీఆర్ అవాన్తవాలు మాట్లాడుతున్నారని నకిరేకంటి మోహన్ గౌడ్ ధ్వజమెత్తారు. మంగళవారం హనుమకొండలో ఆయన మాట్లాడుతూ కెసిఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత వల్లే వచ్చాయనడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పంట వాడి పోవడానికి, ఎండిపోవడానికి కూడా తేడా తెలియని పెద్ద రైతు మన కేసీఆర్ అని ఏద్దేవా చేశారు. జనగామ జిల్లాలో1.80లక్షల ఎకరాల్లో వరి సాగు చేయగా, అందులోని లక్ష ఎకరాల్లో వరి పంట వారం రోజుల్లోకోయడానికి సిద్ధంగా ఉందని, గుంట భూమి కూడా ఎండిపోలేదని తెలిపారు. జనగామలో 190 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎందుకు ఏర్పాటు చేస్తున్నారాని కెసిఆర్ తెలుసుకోవాలన్నారు. గత ప్రభుత్వంకంటే మా ప్రభుత్వములో కరెంటు సరఫరా బాగున్నదని మోహన్ గౌడ్ చెప్పారు. ఎక్కడైనా కరెంటు రాలేదని కేసీఆర్ నిరూపిస్తారా.. అని సవాల్ విసిరారు.

మాజీ సర్పంచి నానమ్మ మృతి.

మృతదేహాన్ని సందర్శించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల.

ఖానాపురం ,ఏప్రిల్ 02(వుదయం ప్రతినిధి): మండలంలోని మనుబోతులగడ్డ గ్రామానికి చెందిన మాజీ సర్పంచి భూక్య నరసింహనాయక్ నానమ్మ భూక్య గంగిలమ్మ(85) మృతి చెందగా మృతదేహాన్ని నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి మృతదేహాన్ని సందర్శించి మృతదేహంపై పూలమాలవేసి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, మండల మైనార్టీ నాయకుడు ఎస్.కె ముస్తఫా, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎస్.కె కమాలుద్దీన్, మండల కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు పల్నాటి శ్రీను, నాయకులు దేవినేని వేణుగోపాల్ రావు, బోధస్సు రాజ కొమురయ్య, శివరాత్రి ఎల్లస్వామి, ఎస్.కె కలీం పాషా, మంచి అశోక్, వెంకన్న, బొడ రవి, బోడ రమేష్ కందిక యాకయ్య, కుచ్చెం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు నకిలీ నక్సలైట్లు అరెస్ట్.!

హనుమకొండ, ఏప్రిల్ 02(వుదయం ప్రతినిధి) : నక్సల్ పేరు బెదిరింపులు పాల్పడుతున్న ఇద్దరు నకిలీ నక్సలైట్లు ను హనుమకొండ, సిసిస్ పోలీసులు సంయుక్తముగా కల్సి అరెస్ట్ చేసారు. ఈ అరెస్ట్ కు సంబందించి హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి వివరాలను వెల్లడిస్తూ... గత నాలుగు రోజుల క్రితం భారత కమ్యూనిస్టు పార్టీ మావోయిస్టు చర్ల శబరి ఏరియా కమిటీ సిపిఐ మావోయిస్ట్ కమెండర్ దేవన్న పేరున గుర్తు తెలియని వ్యక్తి %చీ=% గ్రూప్ వారికి, హజార హాస్పిటల్ మరియు దీపక్ స్కిన్ క్లినిక్ హాస్పటల్ లకు లెటర్ ఇచ్చి ఇందులో పాలను ఎక్కువ ధరకు అమ్ముతున్నారని, రోగుల ప్రాణాలతో తో చెలగాటం ఆడుతూ, డబ్బులు అధిక మొత్తంలో దోచుకుంటున్నారని అందుకు %చీ=% గ్రూప్, హాస్పటల్ వారిని ఆస్తుల వివరాలు మరియు భూమి పత్రాలు ఇంటి స్థల పత్రాలు హాస్పిటల్ లైసెన్సు మరియు డబ్బులు పట్టుకొని చర్చకు రావాల్సిందిగా మరియు ఈ విషయాన్ని పోలీసు వారికి తెలియపరచినచో ఈడి, సిబిఐ వారికి పట్టిస్తామని లేకుంటే మా నక్సలైట్ చేతిలో చచ్చిపోతారని బెదిరించగా ఈ విషయంలో %చీ=% గ్రూప్ వారు, హాస్పిటల్ వారు వారి వారి పోలీస్ స్టేషన్ పరిదిలో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి పోలీస్ వారు దర్యాప్తు చేస్తూ, ఈరోజు ములుగు రోడ్డు లో ఉన్న హనుమాన్ జంక్షన్ వద్ద వాహనాల తనికి చేస్తుండగా ఈ క్రింది వారు పట్టుబడి నేరం ఒప్పుకున్నారు.

నెరస్థుల పేర్లు

1) దాసరి శ్రీకాంత్, తండ్రి: బుచ్చయ్య, వయస్సు: 25 సంవత్సరాలు, కులం: యాదవ, వృత్తి: ప్రైవేటు ఉద్యోగి, గ్రామం: గొల్లపల్లి %ఎ/శీ% గుండ్లపాడు మండలం: నల్లబెల్లి, జిల్లా: వరంగల్

2) బాలిని మహేష్, తండ్రి: చంద్రం, వయస్సు: 31 సంవత్సరాలు, కులం: పద్మశాలి, వృత్తి: బిజినెస్, %=/శీ% కరిమాబాద్, వరంగల్.

పై నెరస్థుల నుండి స్వాధీనం చేసుకున్న వస్తువుల వివరాలు:

%ూా%-1 నుండి: 1-%ఎఅజశీ% స్మార్ట్ ఫోన్, 1-%యిఅశీ% కి ప్యాడ్ ఫోన్, 70- మావోయిస్ట్ పేరున ఉన్న ఖాళీ లెటర్ ప్యాడ్ పత్రాలు, 1- మోటార్ సైకిల్.

%ూా-2 : 1-ఎూ జ్ఞాఖ, 1- 25.

%ఈవిషయంలో హన్మకొండ %ూాజ్ఞా% గారు ప్రజలను ఉద్దేశించి ఇలాంటి బెదిరింపులు వచ్చినప్పుడు భయపడకుండా నేరుగా పోలీస్ వారిని సంప్రదించినచో వారిని పట్టుకుని తగు చర్యలు తీసుకోబడుతుంది అని తెలిపడంతో పాటు నిందితులను పట్టుకోవడం ప్రతిభకనబరిచిన హనుమకొండ, సి సి ఎస్, హనుమకొండ అధికారులు, సిబ్బందిని ఏసీపీ అభినందించారు.

కొండల్ రెడ్డిని కలిసిన కోలన్ శ్రీనివాస్ రెడ్డి...

హైదరాబాద్, ఏప్రిల్ 2,(వుదయం ప్రతినిధి), తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డిని, ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి వారిని వేర్వేరుగా మర్యాదపూర్వకంగా కలిసారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జూలకంటి లక్ష్మారెడ్డి, ఫణి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రీయ కళామంచ్ - సింగిడి కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం

ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివశంకర్ గౌడ్
రాష్ట్రీయ కళామంచ్ సింగిడి- 2024 పోస్టర్ ఆవిష్కరణ

నాగర్ కర్నూల్ ఏప్రిల్ 02(వుదయం ప్రతినిధి)అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ఈనెల 20,21 తేదీలలో ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా రాష్ట్రీయ కళామంచ్ సింగిడి - 2024 పేరుతో సాంస్కృతిక పోటీలు నిర్వహించనున్నట్లు ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివశంకర్ గౌడ్ తెలిపారు . ఎబివిపి నాగర్ కర్నూల్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాలలో ఇందుకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా శివ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న కళను ప్రపంచానికి పరిచయం చేసేందుకు రాష్ట్రీయ కళామంచ్ సింగిడి - 2024 పేరుతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావునా ఈ కార్యక్రమంలో విద్యార్థి కళాకారులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు వినోద్, దిలీప్, అభిలాష్, నర్సింహ, కార్యదర్శి సుజాత, సునీత, పుష్ప, శివరంజలి, సాయి కృష్ణ, కార్తీక్, అశోక్, అశ్రిత్ తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా నాగ ఎల్లమ్మతల్లికి పూజాలు అభిషేకాలు.
ఘనంగా ఏడవ వార్షికోత్సవం.

ఖానాపురం ఏప్రిల్ 2 వుదయం ప్రతినిధి.మండల కేంద్రంలోని రెండో వార్డులోని నాగాఎల్లమ్మతల్లికి ఏడవ వార్షికోత్సవం సందర్భంగా పూజాలో వీరమనేని సాగర్ రావుమాధురి దంపతులు పూజలు పాల్గొనగా పూజ కార్యక్రమాలను అభిషేకాలను అవార్డు గ్రహీత పర్వతపు ఆచార్యులు, పర్వతపు శివప్రసాద్ శాస్త్రి అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలను అభిషేకాలను నిర్వహిస్తుండగా భక్తులు పరమశించిపోయారు. పూజా కార్యక్రమం అనంతరం అర్చక స్వాములు భక్తుల గోత్రనామాలు చదివి తీర్థ ప్రసాదలను అందజేశారు. అనంతరం కమిటీ ఏర్పాటు చేసిన మహా అన్నదానమును కమిటీ సభ్యులు ప్రారంభించారు. పూజా కార్యక్రమంలో భక్తులు అన్నం నిర్మలప్రసాద్, రాగం సునీత సాంబయ్య, బుడిగ మంజుల మల్లేశం, బుడిగ అనిత మనోహర్, మాజీ వార్డు సభ్యుడు కందుల సాంబయ్య, రాగం సాంబయ్య, రాగం సుధాకర్, పంతిని వెంకటేశ్వర్లు, డెంకల రాములు,గోట్టం సోమయ్య, అన్నం కొమురయ్య, పరిపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ హామీలను అమలు చేయాలి

ఎకరాకు 25 వేల పరిహారం చెల్లించాల బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

నాగర్ కర్నూల్ ఏప్రిల్ 02(వుదయం ప్రతినిధి) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఇటీవల అకాల వర్షాలకు వంట నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు 25 వేల పరిహారం చెల్లించాలని టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు డిమాండ్ చేశారు మంగళవారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన రైతుల హామీలను అమలు చేయకపోవడం వల్ల రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. క్వింటాలకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తామన్న హామీ ఏమైంది అని రైతు రుణమాఫీ ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు. రైతాంగం పై ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని వెంటనే వాటిని విడనాడకపోతే ప్రజాక్షేత్రంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రైతుల సమస్యలపై మంత్రులు ఒక్కొక్కరు ఒక్కొక్క విధంగా వ్యాఖ్యలు చేయడం విద్యురంగా ఉందని చర్చించుకోవడం కాదు మేనిఫెస్టోను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇటీవల మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వంట పొలాలను పరిశీలించడం జరిగిందని రైతాంగ సమస్యలను పరిష్కరించాలని ఉద్దేశంతో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నియమావళికి ప్రకారం నిరసన వ్యక్తం చేయాలని పిలుపునివ్వడం వల్లే శాంతియుతంగా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించడం జరిగిందని ఆయన తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సమస్యలను గాలికి వదిలి రాజకీయ ప్రయోజనాలపై దృష్టి సారించడం జరిగిందని మండిపడ్డారు హామీలన్నీ ప్రకటనలకే పరిమితం అవుతున్నాయని వెంటనే వాటిని అమలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి బిఆర్ఎస్ ముఖ్య నేతలు రైతులు తదితరులు పాల్గొన్నారు

పార్లమెంటు స్థాయి సమీక్ష సమావేశాన్ని విజయవంతం చేయాలి

అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తాం యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొడిదేల రాము

నాగర్ కర్నూల్ ఏప్రిల్ 02(వుదయం ప్రతినిధి) రాబోయే పార్లమెంటు ఎన్నికలలో విజయం సాధించేందుకు బుధవారం పార్లమెంటు స్థాయి బూతు లెవెల్ సమీక్ష సమావేశాన్ని జిల్లా కేంద్రంలోని తీగల వెంకటస్వామి కన్వెన్షన్ హాలులో నిర్వహించడం జరుగుతుందని దానిని విజయవంతం చేసేందుకు యువజన కాంగ్రెస్ శ్రేణులంతా విస్తృతంగా పాల్గొనాలని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొడిదెల రాము కోరారు మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో నాలుగింటిని అమలు చేయడం జరిగిందని వాటిలో కోట్లాదిమంది మహిళలు ఉచిత బస్సు సౌకర్యాన్ని పొందుతున్నారని తెలిపారు. 500 రూపాయలకే సిలిండర్ రైతుబంధు 2 లక్షల రైతు రుణమాఫీ లాంటి వాటిని అమలు చేయడం జరిగిందని ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే మిగిలిన హామీలను కూడా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వంలో వ్యాపార రాజకీయవేత్తలు స్వార్థం కోసం పేద సామాన్య ప్రజలకు విరుద్ధంగా పాలన చేశారని ఆరోపించారు ఎన్నికలలో లబ్ధి పొందేందుకే మాజీ మంత్రి కేటీఆర్ రేవంత్ రెడ్డి పై విమర్శలు చేస్తున్నారని వాటిని మానుకోకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. బిజెపి బీఆర్ఎస్ కుమ్మకు రాజకీయాలు చేయడం వల్లే కవితలు అరెస్టు చేశారని ఆరోపించారు పార్లమెంటు స్థాయి సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు తో పాటు జిల్లాలోని ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ముఖ్య నేతలు పాల్గొననున్నారని ఆయన తెలిపారు ఈ సమావేశంలో సురేందర్ యాదవ్ మస్తాన్ వెంకట్ రెడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు

సైబర్ నేరగాళ్ల మోసాల బారిన పడకుండా ప్రజలు జాగ్రత్త వహించాలి

జిల్లాలో సైబర్ వారియర్స్ టీమ్స్ ఏర్పాటు
సైబర్ నేరాల నియంత్రణకు పోలీస్ స్టేషన్లకు ప్రత్యేక ఫోన్ నెంబర్లు
జిల్లా ఎస్ పి గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

నాగర్ కర్నూల్ ఏప్రిల్ 02(వుదయం ప్రతినిధి) పెరిగిపోతున్న టెక్నాలజీకి తగ్గట్టుగానే దేశవ్యాప్తంగా సైబర్ నేరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో జిల్లాలో సైబర్ క్రైమ్ యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు మంగళవారం నాడు జిల్లా కేంద్రంలోని జిల్లా ఎస్ పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన

చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాల నియంత్రణకు పోలీస్ శాఖ బాధితులకు మెరుగైన సేవలు అందించడానికి సైబర్ వారియర్లకి ఒక మొబైల్ ఫోన్ తో పాటు సిమ్ కార్డ్ ని అందించడం జరిగిందని తెలిపారు, జిల్లాలో జరిగే సైబర్ నేరాలను ఎక్కడికక్కడే నియంత్రించేందుకు పోలీస్ స్టేషన్ ల వారీగా ఈ విభాగాలు పనిచేస్తాయని తెలిపారు , సైబర్ కేసుల్లో పూర్తిస్థాయి ఆధారాలు సేకరించి నేరస్తులను గుర్తించడం నేరగాళ్లకు శిక్షపడేలా చేయడం బాధితులకు న్యాయం చేయడం అనేది సైబర్ వారియర్స్ ఛాలెంజ్ గా తీసుకోవాలన్నారు , పోలీసు శాఖలో నియమితులై పూర్తిస్థాయిలో టెక్నాలజీ పై పట్టున్న సిబ్బందిని సైబర్ నేరాల నియంత్రణకు ఉపయోగించి ప్రజలకు త్వరితగతిన సేవలందించేలా ఈ సైబర్ వారియర్స్ ని తయారు చేశామని తెలిపారు , ఈ సైబర్ వారియర్స్ సైబర్ ఆర్థిక నేరాలు , కంప్యూటర్ వైరస్ , ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ , సైబర్ సెక్యూరిటీ ఛాలెంజర్స్ రిస్క్ అండ్ మేనేజ్మెంట్ , నేషనల్ సైబర్ సెక్యూరిటీ పాలసీ యాక్ట్ , కమ్యూనికేషన్ వ్యవస్థ ,ఇంటర్నెట్ డేటా సెంటర్ ,నెట్వర్కింగ్ వ్యవస్థ , నేషనల్ నాలెడ్జ్ నెట్వర్క్ , ఇన్ఫర్మేషన్ ఆడిటింగ్ కంప్లైంట్, క్లిష్టమైన వెబ్ అప్లికేషన్స్, సెక్యూరిటీ రిస్క్ మొబైల్ అప్లికేషన్స్ , సోషల్ మీడియా వంటి తదితర అప్లికేషన్స్ మీద శిక్షణ ఇచ్చామని తెలిపారు , జిల్లా పరిధిలోని 22 మంది సిబ్బందిని సైబర్ క్రైమ్ నేరాలను పరిష్కరించేందుకు కేటాయించినట్లు తెలిపారు , ప్రజలు సైబర్ మోసాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని కోరారు ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి ఫోన్ తో పాటు సిం కార్డ్స్ నీ అందించారు , సమావేశంలో అదనపు ఎస్పీ సిహెచ్ రామేశ్వర్ ,కొత్తగా వచ్చిన సైబర్ క్రైమ్ డిఎస్పి గిరి కుమార్ మరియు సైబర్ వారియర్స్ కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు

సమాజ హితం కోసం లక్ష్య సాధన తో ముందుకు వెళ్ళాలి

బీసీవై పార్టీ సంగారెడ్డి నియోజకవర్గము ఇంచార్జ్ సత్యనారాయణ గౌడ్

సికింద్రాబాద్ ఏప్రిల్ 2 () సమాజ హితం కోసం లక్ష్య సాధన తో ముందుకు వెళ్ళాలని బీసీవై పార్టీ సంగారెడ్డి నియోజకవర్గము ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ అన్నారు. ఓయూ పీజీ కళాశాలలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ పీజీ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విద్యార్థుల ఫేర్వెల్ పార్టీ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కళాశాలలో చదివే ప్రతి విద్యార్థి ఒక లక్ష్య సాధన కోసం చేరి ఒక ఆయుధంలా తయారై సమాజానికి ఉపయోగపడతాడని పిలుపునిచ్చారు. ఆ ఘనత భారతదేశంలో ద్వితీయ స్థానంలో పేరుగాంచిన అంబేద్కర్ యూనివర్సిటీకి దక్కిందని అందుకు నిరంతరం కృషి చేస్తున్న ప్రొఫెసర్ లకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా ఈ యొక్క ఫేర్వెల్ పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేసిన రాజేష్ , మోహన్ , కిరణ్ , అనంతలక్ష్మి ,అనుపమ , మరియు కార్యక్రమానికి సహకరించిన తోటి విద్యార్థిని విద్యార్థులందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ యొక్క ఫేర్వెల్ పార్టీ వేడుకల్లో ప్రథమ, ద్వితీయ విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కి ఘనంగా నివాళులు

- **భువనగిరి కోటపై పరిటాల రవి కుమార్ గౌడ్ అధ్వర్యంలో కార్యక్రమం**
- **హాజరైన గౌడ సంఘాల జాతీయ అధ్యక్షులు పంజాల జైహింద్ గౌడ్**
- **సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర క్రమ శిక్షణా చర్యల కమిటీ చైర్మన్ బత్తుల గణేష్ గౌడ్**

యాదాద్రి భువనగిరి / ,ఏప్రిల్ 02(వుదయం ప్రతినిధి): బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కి 314 వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించారు. భువనగిరి జిల్లా కేంద్రంలో గల కోట పై గల పాపన్న గౌడ్ విగ్రహానికి సర్దార్ పాపన్న సేనా జాతీయ యువజన అధ్యక్షులు పరిటాల రవి కుమార్ గౌడ్ అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గౌడ సంఘాల జాతీయ అధ్యక్షులు పంజాల జైహింద్ గౌడ్, సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర క్రమ శిక్షణా చర్యల కమిటీ చైర్మన్ బత్తుల గణేష్ గౌడ్ లు హాజరై నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిజమైన స్నేహానికి ప్రతిరూపం, మతసామరస్యానికి ప్రతీకైన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం నేటి యువతకి ఆదర్శంగా తీసుకుని, బహుజన రాజ్యాన్ని స్థాపించాలనీ అన్నారు. జనగాం జిల్లా కిలాషాపూర్ నుండి భువనగిరి కోటను స్వాధీనం చేసుకుని, పరిపాలన సాగిస్తూ, గోల్కొండ కోటపై దండయాత్ర చేసి విజయం సాధించి కోటపై బహుజన రాజ్య జెండాను ఎగరవేశారని వారు అన్నారు. గత పాలకులు సర్వాయి పాపన్న చరిత్రను కనుమరుగు చేశారని, ఆ చరిత్రను భవిష్యత్ తరాలకు అందించడానికి నేటి యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో భువనగిరి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ దేవరకొండ సత్యనారాయణ, సామాజిక ఉద్యమ నాయకులు కొడారి వెంకటేష్, బాశపాక మధు, స్వామి, నేతాజీ, గణేష్, వినోద్, సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు వంగర వెంకన్న, తీగల రామన్న గౌడ్, ప్రజా సంఘాల నాయకులు ఎర్ర శివరాజు, గోపరాజు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అధికార ప్రతినిధి తక్కలపల్లికి ప్రత్యేక కృతజ్ఞతలు.

ఖానాపురం ,ఏప్రిల్ 02(వుదయం ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధికార ప్రతినిధిగా నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహాయ సహకారంతో నియమితులైన తక్కలపల్లి రవీందర్ రావును అశోక్ నగర్ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కాపీ పూలబొకే అందించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యూత్ అధ్యక్షుడు కూస మునేందర్, యూత్ సభ్యులు యాట రవికుమార్, సింగరబోయిన మురళి, దొడ్డ కిరణ్, వజ్జ శ్రావణ్, చెర్ప శ్రీకాంత్, దుంపోజు హరీష్, దుర్గం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అకస్మాత్తుగా పరీక్ష కేంద్రం తనిఖీ

నల్లగొండ ,ఏప్రిల్ 02(వుదయం ప్రతినిధి): పట్టణంలోని సిద్ధార్థ డిగ్రీ %డ% పిజి కళాశాల లో మహాత్మా గాంధీ యూనివర్సిటీ పర్యవేక్షణలో డిగ్రీ మొదటి ద్వితీయ %డ% తృతీయ సంవత్సర ఇయర్ వైస్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. ఈ యొక్క పరీక్ష కేంద్రానికి మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ రిజిస్టర్ అల్వాల రవి అదేవిధంగా అధికారిని లక్ష్మీప్రభ ఆకస్మికంగా తనికి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎస్ శ్రీనివాస్ కళాశాల అకాడమిక్ డైరెక్టర్ గుండెబోయిన జానయ్య యాదవ్. తదితరులు ఉన్నారు.

పాపన్న గౌడ్ 314 వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన - గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకుదెబ్బ) రాష్ట్ర కోఆర్డినేటరు గుల్లపేల్లి వెంకన్న గౌడ్

యాదాద్రి భువనగిరి / ఏప్రిల్ వుదయం ప్రతినిధి : సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకుదెబ్బ) రాష్ట్ర కోఆర్డినేటరు గుల్లపేల్లి వెంకన్న గౌడ్. అనంతరం వెంకన్న మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాలను ఏకంచేసి తనకున్న కొద్దిపాటి సైన్యంతో గెరిల్లా దాడులు చేస్తూ తనకున్న కొద్దిపాటి ఆయుధ సంపత్తితో గోల్కొండ కోటతో పాటు తెలంగాణ ప్రాంతంలోని 32 కోటలను జయించి, బడుగు బలహీనర్గాలకు రాజ్యాధికారాన్ని అందించిన భారతదేశపు తొలి బహుజన చక్రవర్తి శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వ వర్ధంతి సందర్భంగా ఆ మహానుభావుడికి ఘన నివాళులు అర్పించడం జరిగింది అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మొరిగాడు శ్రీనివాస్ గౌడ్ దూడల వీరస్వామి గౌడ్ దూడల లక్ష్మణ్ గౌడ్ దూడల పవన్ గౌడ్ మొరిగాడి ఉదయ్ గౌడ్ దూడల సంతోష్ గౌడ్ పాల్గొన్నారు.

ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...

వేసవికాలంలో జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి...

జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా

జగిత్యాల ఏప్రిల్ 02 (వుదయం ప్రతినిధి) ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా తెలిపారు మంగళ వారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని మోతే వాడ తిప్పన్న పేట పట్టణ ప్రాథమిక కేంద్రాలలో జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య అధికారి సంబంధించిన అధికారులు ఎండ దెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తల సూచించే పోస్టర్ ను ఆవిష్కరించారు ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా మాట్లాడుతూ ఎండదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని ఎండల్లో బయట తిరగకుండా జాగ్రత్త వహించాలని అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటికి రాకూడదని మద్యాహ్నం 12 గంటల నుండి 4 గంటల మద్యలో ఎట్టి పరిస్థితులలో ఇండ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు తెలిపారు ఎండాకాలంలో నిలిపి ఉన్న వాహనాలలో పిల్లలు పెంపుడు జంతువులను వదల వద్దని మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు వంట నివారించాలని ఎండలలో పని చేయవద్దని ఆల్కహాల్ టీ కాఫీ స్వీట్స్ చల్లని డ్రింక్స్ తీసుకోవద్దని చెప్పులు లేకుండా బయట నడవవద్దని అన్నారు అలాగే చిన్నారులు వయోవృద్ధులు ఇంటికే పరిమితం కావాలని ప్రతి రోజు సరిపడ నీరు తీసుకోవాలని వదులుగా ఉన్న దుస్తువులను ధరించాలని బయటికి వెళ్ళేటప్పుడు గొడుగు లేదా టోపిని దరించాలని ద్విచక్రవాహనాల పై సుదూర ప్రయాణాలు చేయకూడదని సూర్యుని కిరణాలు శరీరంపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు అలాగే ఎండలో పని చేసే కార్మికులు తరచుగా నీటితో పాటు ఓఆర్ఎస్ ద్రావణాన్ని తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి శరీరాన్ని కాపాడు కోవచ్చన్నారు చర్మం పై ఎర్రటి దద్దుర్లు చర్మం పొడిబారడం లాంటివి చర్మం పై వస్తున్న మార్పులను గమనించాలని అధిక శరీర ఉష్ణోగ్రత అలసట నోరు ఎండి పోవడం తలనొప్పి ఒళ్లు నొప్పులు వాంతులు జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే సమీప ప్రభుత్వ ఆసుపత్రులలో సంప్రదించి లేదా 108 కు ఫోన్ చేసి చికిత్స అవసరమైన మందులు పొందాలని అందుబాటులో ఉన్నాయన్నారు ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ఈ వేసవి కాలంలో జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ కోరారు ఈకార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి సంబంధిత అధికారులు ఎమ్మార్వో వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

వెల్దండ ఏప్రిల్ 2 (వు ద యం ప్రతినిధి) ఆపదలో ఉన్న కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు మంగళవారం నియోజకవర్గంలోని వయా మండలాల్లో
అనారోగ్యంతో ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలను పరామర్శించి,భరోసా కల్పించారు కల్వకుర్తి మండలం పంచుకుల గ్రామానికి చెందిన కార్యకర్త వర్షపాకుల రమేష్ గుండూరు, గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వెంకటయ్య, వెల్దండ మండలం గానుగట తండా వరుణ్ స్వామి సోదరుడు, రాఘవయ్య పల్లి మెండే మల్లేష్, ల కుటుంబ సభ్యులను పరామర్శించారు
నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు అనిల్ గౌడ్,మాజీ మండల అధ్యక్షులు మండ్లి రాములు,కల్వకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజు,మాడుగుల మండల అధ్యక్షులు దళపతి గౌడ్,శ్రీరాములు,నరేందర్ గౌడ్,యూసఫ్ బాబా,శ్రీనివాస్ రెడ్డి,కొండల యాదవ్,రమేష్ నాయక్,రమేష్ గౌడ్,మల్లయ్య,
గోవింద్,ప్రతాప్ రెడ్డి,రవి,అంజి,వినోద్ రెడ్డి,రాఘవేందర్,మహేష్ మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

కల్వకుర్తి ఏప్రిల్ 2 (వు ద యం ప్రతినిధి) రాష్ట్రంలో తెలంగాణ వడ్డరులు టెక్నాలజీ ఏర్పడ్డాక స్టోన్ క్రషర్లు నెలకొల్పడంతో వడ్డెర కులస్తుల పని కరువై ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు తెలంగాణ వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి, నిధులు మంజూరు చేస్తే,, వడ్డెర బ్రతుకులకు భరోసా కలుగుతుందని,, రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ ఆమనగల్ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో , కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి కి, వినతి పత్రం అందజేశారు ఎమ్మెల్యే స్పందించి ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆమనగల్ వడ్డెర సంఘం అధ్యక్షులు గండికోట మల్లేష్ ,ఉపాధ్యక్షులు దేరంగుల వెంకటేష్ , గండికోట శంకర్, ప్రధాన కార్యదర్శి సంపంగి శ్రీనివాస్ .,కోశాధికారి వరికుప్పల గణేష్ , గండికోట మురళి గండికోట ఆంజనేయులు , దేరంగుల గోవింద్ ,వరికుప్పల నిరంజన్, దేరంగుల రాము ,సంపంగి నరసింహ, దేరంగుల తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు

టి.యు.డబ్ల్యూ.జే మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షునిగా అట్టెంమధునయ్య

మంచిర్యాల ,ఏప్రిల్ 02(వుదయం ప్రతినిధి): చెన్నూర్ సీనియర్ జర్నలిస్ట్ అట్టెం.మధునయ్య టి.యు.డబ్ల్యూ.జే(ఐజేయు) మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షునిగా ఎంపికైనందులకు ఈ సందర్భంగా చెన్నూరు ప్రెస్ క్లబ్ లో మిడియా మిత్రుల సమక్షంలో చెన్నూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుని గా బాధ్యతలు నిర్వహిస్తున్న సీనియర్ జర్నలిస్ట్ సాక్షి దినపత్రిక లో విధులునిర్వహిస్తున్నఅట్టెం.మధునయ్య(మాస్టర్) కు పూలమాల వేసి శాలువా తో సత్కరించి మిఠాయిలు పంచిపెట్టారు.ఈ సందర్భంగా తోటి జర్నలిస్టు మాట్లాడుతు మంచికి మారుపేరు గా తోటి జర్నలిస్టు లతో మమేకమై నిజాన్ని నిర్భయంగా ప్రజల సమస్యల పై ప్రభుత్వా నికి తెలియ పరుస్తూ ఉన్న నిజాయితీ గల జర్నలిస్టు ను గుర్తించి పదవులు ఇవ్వటం చాలా సంతోషంగా ఉందని.ఈ విధంగా నిజాయితీని గుర్తించి ఉన్నత పదవులు ఇచ్చి ప్రొచ్చ హించటం ద్వారా మరింత జర్నలిస్టు ల హక్కులకొరకు పోరాడి మన సమస్యలను పరిష్కరించు కోవచ్చని.మన మంతా ఏక మై మన సమస్యల పై పోరాడి మన హక్కులను సదించు కుందాం అని తెలిపారు. ఈసందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడిగాఅట్టెం.మధునయ్య కు శు భాకంక్షలు తెలియ జేశారు. తోటి జర్నలిస్టు లు నియమితులు అయినందుకు సంతోషిస్తూ యూనియన్ ఆధ్వర్యంలో మీ వెన్నంటి ఉండి జర్నలిస్టుల సమస్యలపై పోరాటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన తహశీల్దార్ రాములు,ఎఫ్ ఆర్వో చలపతిరావు

విద్యార్థులు నైపుణ్యాలు పెంచుకోవాలి

కొత్తగూడ /గంగారం ఏప్రిల్-2(వుదయం ప్రతినిధి):గంగారం మండలం బూర్కవారిగూడెం లో స్థానిక తహశీల్దార్ రాములు, ఎఫ్ ఆర్ ఓ చలపతిరావు లు క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు.గంగారం మండల కేంద్రంలో భూర్కవారిగుడెంలో ఫ్రెండ్స్ యువజన సంఘం మరియు చైతన్య యువజన సంఘం అధ్వర్యంలో మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, రూరల్ వరంగల్ జిల్లా ల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. మంగళవారం నాడు గంగారం మండల తహశీల్దార్ వి రాములు, ఎఫ్ఆర్వో సోడే చలపతిరావు లు క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు, యువత విద్యలో ముందుండాలని, నైపుణ్యాలను పెంపొందించుకుని జీవితంలో ముందుకు పోవాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర్క యాదగిరి, న్యూ డెమోక్రసీ నాయకుడు బూర్క చిన వెంకటయ్య, ఎఫ్ ఎస్ ఓ బాల, మాజీ ఉప సర్పంచ్ నర్సయ్య, గంగారం దొరపటేళ్లు మేడ సమ్మయ్య, జోగ నారాయణ, చింత రవి, భూమయ్య, బూ ర్క శ్రీరాములు పర్శక వీరాస్వామి, ప్రదిప్, నరేష్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్.. భారీగా నగదు పట్టివేత

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ ,ఏప్రిల్ 02(వుదయం ప్రతినిధి): లోక్ సభ ఎన్నికలు రాష్ట్రంలో మే 13న జరగనున్నాయి.దీంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది.ఎన్నికల అధికారులు డబ్బుల తరలింపుపై గట్టి నిఘా పెట్టారు.ఎక్కడికక్కడ వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు.డబ్బు,మద్యం,బంగారం,వెండి, చీరలు,గిఫ్టుల తరలింపుపై ఉక్కుపాదం మోపుతున్నారు.తాజాగా మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం ములకలపల్లి చెక్ పోస్ట్ వద్ద పోలీసులు,ఎన్నికల స్క్వాడ్ అధికారులు వాహన తనిఖీలు చేపట్టారు.ఉమ్మడి వరంగల్ కు చెందిన సోరేన్ సింగ్,రవి ఇరువురు 8 లక్షల నగదు తీసుకెళ్తుండగా గుర్తించినట్లు తెలిపారు.ఈ నగదు జిల్లా కేంద్రానికి తరలించనున్నట్లు తెలిపారు.

సామాజిక నిస్వార్థ సేవా రంగంలో నంది అవార్డు

కాసిపేట ఏప్రిల్ 2 (వుదయం విలేకరి)మండల కేంద్రంలోని ముత్యం పల్లి కి చెందిన ఎల్పుల బుచ్చమ్మ సామాజిక నిస్వార్థ సేవా రంగంలో నంది అవార్డు అందుకున్నారు సోమవారం హైదరాబాదు లోని రవీంద్ర భారతి ఆడిటోరియం లో ఆశీఖార ఆర్ట్స్ సంస్థ వివిధ రంగాల్లో సేవలందిస్తూ రాణిస్తున్న ప్రతిభ మూర్తులకు 2024 వ సంవత్సర నంది ప్రతిభ పురస్కారాలలో భాగంగా ఏర్పాటుచేసిన వేదికలో సామాజిక నిస్వార్థ సేవ రంగంలో ఎల్పుల బుచ్చమ్మ వేదికకు హాజరైన ముఖ్య అతిథుల చేతులమీదుగా నంది అవార్డు అందుకున్నారు

నాగర్ కర్నూల్ జిల్లాలో ఎండిన పంటలకు ఒక ఎకరాకు రూ. 25 వేలు నష్టపరిహారం, పంటలకు నీళ్ళు ఇవ్వాలి... కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన అచ్చంపేట మాజీ శాసనసభ్యులు గువ్వల బాలరాజు...

అచ్చంపేట2024 ఏప్రిల్ 02 (వుదయం ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా... నాగర్ కర్నూల్ జిల్లాలో ఎండిన ప్రతి ఎకరానికి 25వేల చొప్పంపున నష్ట పరిహారం ఇవ్వాలని మంగళవారం జిల్లా కలెక్టర్ కు కార్యాలయంలో అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే వినతి పత్రం అందజేశారు. పంటలకు ఇస్తామన్న 500 రూపాయల బోనస్ యానంగి పంటలకు ఇచ్చి కొనుగోలు చేయాలని ,
వడగళ్ళు, ఎండిన పంటలకు ఎకరాకు రూ. 25 వేల నష్ట పరిహారం ఇవ్వాలని, ప్రాజెక్ట్ లో నీళ్ళు ఉన్నాగాని నీళ్ళు ఇవ్వకపోవడంతో పంటలు ఎండిపోయి రైతన్నలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. రైతులకు 24 గంటల నాణ్యమైన కరెంట్ ఇవ్వండి. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నా లేకున్నా మేమేప్పుడు రైతుల పక్షమే. ఇచ్చిన మాటకు కాంగ్రెస్ కట్టుబడి ఉండాలని అడుగడుగునా రైతులకు కాంగ్రెస్ అన్యాయం చేస్తుందని కేసీఆర్ హయాంలో ఒక్క ఎకరా కూడా ఎండలేదని కాంగ్రెస్ వచ్చాకే పంటలు ఎండుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ బోగస్ మాటలు మాట్లాడుతున్నారని అన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో విఫలం అయ్యిందని తక్షణమే రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వాలని అన్నారు.కాంగ్రెస్ వచ్చాక నీళ్ళు తగ్గి రైతుల్లో కన్నీళ్లు పెరిగినాయి. దాదాపు 200 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. విపక్ష నాయకుల ఇళ్లలోకి వెళ్లి పార్టీలో చేర్చుకునే శ్రద్ధ రైతులకు నీళ్ళు ఇవ్వడంలో లేదు. ఇప్పటికైన ప్రభుత్వం రాజకీయాలు మాని రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఏజెన్సీ ప్రాంతం లో గుండెపోట్లుతో యువకుడు మృతి...

అచ్చంపేట2024 ఏప్రిల్ 02 (వుదయం ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా... అచ్చంపేట మండలలో కిస్త్యతాండ (బొమ్మన్ పల్లి) గ్రామానికి చేదిన జర్పుల రాజు (25) మంగళవారం రోజు మధ్యాహ్నం 4 గంటలకు గుండె పోటుతో మరణించడం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు.రోజు వారిగా తన పొలంలో పనులు చేస్తుండగా ఒక్క సరిగా తన భార్య ముందే కుప్పకూలిపోయాడు. తన మరణంతో తాండ వాసులు శోక సముద్రంలో మునిగిపోయారు.

నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపిన గౌడ సంఘం నాయకులు.

శాలువతో సన్మానించి అభినందించారు.

మ్మం ఏప్రిల్ 02 (వుదయం ప్రతినిధి):ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ న్నికల్లో విజయం సాధించిన నేరెళ్ల శ్రీనివాసరావును తెలంగాణా గౌడ ంఘం గౌరవ అధ్యక్షుల డాక్టర్ బొల్లి కొండ శ్రీనివాస్ రావ్ గౌడ్ (ఆర్థో డిక్) , జిల్లా అధ్యక్షులు కత్తి నెహ్రూ గౌడ్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు సంపేటి ంకటేశ్వర్లు గౌడ్ , జిల్లా కోశాధికారి వడ్లకొండ శ్రీనివాస్ గౌడ్ , రాష్ట్ర వేట్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పర్సరమేష్ గౌడ్ , గోపా ఉ ాధ్యాయులు తోడేటి దుర్గా ప్రసాద్ గౌడ్ , గౌడసంఘ నాయకులు కృష్ణ ాడ్ , ఉపేందర్ గౌడ్ , పామర్తి నాగేశ్వరావు గౌడ్ , తోట వెంకటేశ్వర్లు ాడ్ , ఎరకల కోటి గౌడ్ , ఆలూరి నరేందర్ గౌడ్ తదితరులు కలిసి ార్దిక శుభాకాంక్షలు తెలిపి శాలువతో సన్మానించారు . బార్ అసోసియేషన్ భివృద్ధికి మరింత కృషి చేయాలని కోరారు .